భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

12, సెప్టెంబర్ 2026, శనివారం | భారత్ సమాచార్

# విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ



**భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో సెప్టెంబర్ 17న నిర్వహించనున్న విశ్వకర్మ భగవాన్ జయంతి యజ్ఞ మహోత్సవానికి సంబంధించిన కరపత్రాన్ని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న విశ్వకర్మ భగవాన్ జయంతి యజ్ఞ మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు.

మహబూబాబాద్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బండోజు ఉపేంద్ర చారి, మోత్కూరు శంకర్, చిట్టోజు రవీంద్ర చారి మాట్లాడుతూ విశ్వకర్మ భగవాన్ జయంతి యజ్ఞ మహోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విశ్వకర్మ భగవాన్ జయంతి యజ్ఞ మహోత్సవాల అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం మండల, జిల్లా స్థాయి ఎన్నికలు నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. సంఘం బలోపేతానికి అందరూ సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎర్రోజు కృపాకరాచారి, మడుపు వెంకటేశ్వర్లు, ఎర్రోజు అశోక్, దూదికట్ల సోమయ్య, ఎలేంద్ర చారి, వీరంటి ప్రశాంత్, నేలకొండ మణిచారి, చిట్టిమల్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar